ChimataMusic.com

# స్వాతిలో ముత్యమంత ముద్దులా ముట్టుకుంది సందెవానా..

**చిత్రం : బంగారు బుల్లోడు (1993)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజ్-కోటి**

---

**పల్లవి:**

వాన వాన వచ్చేనంట, వాగు వంక మెచ్చేనంట
తీగా డొంక కదిలేనంట, తట్ట బుట్ట తడిసేనంట

ఎండా వాన పెళ్ళాడంగ, కొండ కోన నీళ్ళాడంగ
కృష్ణ గోదారమ్మ కలసి, పరవళ్ళెత్తి పరుగెత్తంగ

వాన వాన వచ్చేనంట, వాగు వంక మెచ్చేనంటా..

స్వాతిలో ముత్యమంత ముద్దులా ముట్టుకుంది సందెవానా..
సందెలో చీకటంత సిగ్గులా అంటుకుంది లోనలోన..

అల్లో మల్లో.. అందాలెన్నో..
యాలో యాల!!

స్వాతిలో ముత్యమంత ముద్దులా ముట్టుకుంది సందెవానా..
సందెలో చీకటంత సిగ్గులా అంటుకుంది లోనలోన..

## చరణం 1:

తాకిడి పెదవుల మీగడ తరకలు కరిగే వేళా..
మేనక మెరుపులు ఊర్వశి ఉరుములు కలిసేనమ్మ॥

కోకకు దరువులు రైకకు బిగువులు పెరిగే వేళా..
శ్రావణ సరిగమ యవ్వన ఘుమఘుమ లయ నీదమ్మ॥

వాన వాన వల్లప్ప వాటేస్తేనే తప్పా??
సిగ్గు ఎగ్గు చెల్లప్ప కాదయ్యో నీ గొప్ప॥

నీలో మేఘం, నాలో దాహం, యాలో యాల ॥

స్వాతిలో ముత్యమంత ముద్దులా ముట్టుకుంది సందెవానా..
సందెలో చీకటంత సిగ్గులా అంటుకుంది లోనలోన..

## చరణం 2:

వాన వాన వచ్చేనంట, వాగు వంక మెచ్చేనంట
తీగా డొంక కదిలేనంట, తట్ట బుట్ట తడిసేనంట

ఎండా వాన పెళ్ళాడంగ, కొండ కోన నీళ్ళాడంగ
కృష్ణ గోదారమ్మ కలసి, పరవళ్ళెత్తి పరుగెత్తంగ

తుమ్మెద చురకల తేనెల మరకలు కడిగే వానా..
తిమ్మిరి నడుమున కొమ్మల తొడిమలు వణికే వాన
జన్మకు దొరకని మన్మథ తళుకులు ముదిరే వానా..
చాలని గొడుగున నాలుగు అడుగుల నటనే వాన॥

వానల్లోనా సంపెంగ.. ఒళ్ళంతా ఓ బెంగా..
గాలి వాన గుళ్ళోనా.. ముద్దేలే జేగంట॥

నాలో తాపం, నీలో రూపం, యాలో యాల!!

స్వాతిలో ముత్యమంత ముద్దులా ముట్టుకుంది సందెవానా..
సందెలో చీకటంత సిగ్గులా అంటుకుంది లోనలోన..

అల్లో మల్లో.. అందాలెన్నో..
యాలో యాల!!

వాన వాన వచ్చేనంట, వాగు వంక మెచ్చేనంట
తీగా డొంక కదిలేనంట, తట్ట బుట్ట తడిసేనంట

ఎండా వాన పెళ్ళాడంగ, కొండ కోన నీళ్ళాడంగ
కృష్ణ గోదారమ్మ కలసి, పరవళ్ళెత్తి పరుగెత్తంగ